بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 09.02.2024 (Telugu)**

# ఉహద్ యుద్ధంలో అనుచరుల రిజ్వానుల్లాహ్ అలైహిమ్ త్యాగాలు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అభిమానం గురించి విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 09.02.2024 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ. بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ. اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. الرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ. إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ. صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ఉహద్ యుద్ధం గురించి అబూసుఫ్యాన్ నినాదాల ప్రస్తావన జరుగుతుండెను. అందులో అతడు తమ విగ్రహాల గొప్పతనంను ప్రస్తావిస్తుండెను. బదులుగా అల్లాహ్ తఆలా కొరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పౌరుషంను వెల్లడించిరి. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లు ఉపదేశించిరి. హదీసులలో ఇట్లు ప్రస్తావన గలదు. ఉహద్ యుద్ధంలో అబూసుఫ్యాన్ చాలా గట్టిగా ఇట్లనెను. మా విగ్రహం ఉజ్జా మాకు సహకరిస్తున్నది. కాని మీకు సహకరించేవారెవరు లేరు. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లింలతో ఇట్లనిరి. మీరిట్లు చెప్పండి. لَنَا مَوْلَا وَلَا مَوْلٰی لَكُمْ మాకు సహాయకారిగా మా సర్వశక్తిమంతుడు, స్వయంభువుడైన మా అల్లాహ్ ఉన్నాడు. కాని మీకు సహాయం చేసేవాడెవడు మిత్రునిగా లేడు.

వారు (రజి) ఇట్లనిరి. సత్యపు ఆచరణీయ సాక్ష్యమెంత గొప్పగా ఉండెను. ఖడ్గముల నీడన కూడ మమ్ములను అల్లాహ్‌యే రక్షించునని వారు సమాధానమిచ్చిరి.

మరల వారు (రజి) ఒక చోట ఇట్లనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారనే వార్త విన్నప్పుడు ముస్లింలు త్వర త్వరగా తిరిగి వచ్చి, వారి స.అ.స. పై నుండి శవాలను లేపగా వారు స.అ.స. ఇంకా బ్రతికే ఉన్నారని తెలిసింది. అప్పుడు ఒక అనుచరుడు తమ దంతాలతో వారి స.అ.స. తల రక్షణ కవచపు ఒక శిలను బయటకు తీసెను. దాని వలన వారి (రజి) రెండు దంతాలు కూడ విరిగి పోయెను. తదనంతరం వారు స.అ.స. కొందరు అనుచరుల ఒక సమూహంను తీసుకొని పర్వత సందులోకి చేరుకొనిరి.

ఆ సందర్భంన అబూసుఫ్యాన్ చాలా గట్టిగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పేరు అరిచెను. అనంతరం హజ్రత్ అబూబక్ర్ (రజి) పేరు, హజ్రత్ ఉమర్ (రజి) పేరు అరుస్తు మేము వీరిని హత్య చేశామని అనెను. ఎలాంటి సమాధానం రాలేదని అబూసుఫ్యాన్ చూసి అతడు హుబుల్

విగ్రహం గొప్పది, హుబుల్ విగ్రహం గొప్పదని నినదించెను. మాట్లాడకూడదని, సమాధానం ఇవ్వకూడదని అంతకు ముందే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు సూచించిరి. అందుకే ఇప్పుడు కూడ వారు మౌనం పాటించిరి. కాని తన మృతి వార్త విని మౌనం పాటించండి, సమాధానం ఇవ్వకూడదని చెప్పిన దైవ ప్రవక్త, హజ్రత్ బూబక్ర్ (రజి), హజ్రత్ ఉమర్ (రజి) మరణ వార్త విని కూడ మౌనం పాటించండి, సమాధానం ఇవ్వకండని చెప్పిన మహా ప్రవక్త, మన సైన్యం చెల్లా చెదురైనది, శత్రువు మరల దాడి చేసే ప్రమాదముంది, అందుకే మౌనంగా వారి మాటలను వనిండని పదే పదే సూచిస్తుండిరి. హుబుల్ విగ్రహం గొప్పదనే నినాదం ఆ పవిత్ర వ్యక్తి చెవిలో పడ్డప్పుడు అతని ఏకేశ్వర భావం ఉప్పొంగెను. ఎందుకనగా ఇప్పుడు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్న కాదు, ఇప్పుడు అబూక్ర్ (రజి) ఉమర్ (రజి) ప్రశ్న కాదు, ఇప్పుడు అల్లాహ్ తఆలా గౌరవ ప్రశ్న తలెత్తెను. మీరెందుకు సమాధానం ఇవ్వడం లేదని వారు స.అ.స. చాలా ఉద్రేకంతో అనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మేమేమి సమాధానం ఇవ్వవలెనని అనుచరులు అడిగిరి. వారిట్లు సూచించిరి. చెప్పండి అల్లాహ్‌యే వైభవోపేతుడు, గొప్పవాడు. హుబుల్ గొప్పదమనమేమిటి? అల్లాహ్‌యే వైభవోపేతుడు, గొప్పవాడు. అల్లాహ్‌యే వైభవోపేతుడు, గొప్పవాడు. వారి స.అ.స. ఏకేశ్వర భావంను తెలుపు ఎంత గొప్ప ప్రదర్శన ఇది. సమాధానం ఇవ్వకూడదని వారు స.అ.స. అనుచరులను మూడు సార్లు ఆపిరి. దాడి జరిగే ప్రమాదముందని వారికి పూర్తిగా తెలుసునని దీనితో అర్థమవుతుంది. ఇస్లామీయ సైన్యం చెల్లాచెదురైనదని వారికి తెలిసి ఉండెను. వారి వెంట చాలా తక్కువ మంది మిగిలిపోయిరి. అందులోని అధిక అనుచరులు గాయాల పాలై ఉండిరి. మిగతా వారు అలసి పోయి ఉండిరి. ఇస్లామీయ సైన్యం ఒక చోట గుమికూడినదని శత్రువులకు తెలిసినచో వారు మరల దాడి చేయుటకు సాహసింతురని తెలుసు. ఇటువంటి పరిస్థితులలో కూడ అల్లాహ్ తఆలా గౌరవ ప్రశ్న తలెత్తినప్పుడు వారు స.అ.స. మౌనంగా ఉండుటను భరించలేదు. శత్రువుకు తెలిసినా తెలియక పోయినా, వారు దాడి చేసి మమ్ములను హతమార్చినా సరే ఇప్పుడు మేము మౌనం పాటించం. కనుక వారు స.అ.స. అనుచరులతో ఇట్లనిరి. మీరెందుకు మౌనంగా ఉన్నా రు. అల్లాహ్‌యే వైభవోపేతుడు, గొప్పవాడని సమాధానమివ్వండి.

ఒక చోట హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. మక్కాలోని ఏ నాయకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయాలని భావించిరో నేడు ప్రపంచంలో వారిని స్మరించేకునే వారెవరున్నారు? హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరున కోట్లాది ప్రజలు మాట్లాడం మొదలు పెట్టునట్లు మీరు చూడవచ్చును. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మాలో ఉన్నారని ప్రపంచమంతటా చెప్పే ప్రజలున్నారు. ఎందుకనగా వారి ప్రతినిధులుగా మేమున్నాము. కాని అబూజహల్‌ను పిలిచినప్పుడు మీకు ఏ మూల నుండి కూడ సమాధానం రాదు.

ఇంకా దీని గురించి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

ప్రవక్తలపై వచ్చే ఆపదలు వేలాది రహస్యాలు కలిగి ఉంటాయి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై చాలా ఆపదలు వచ్చేవి. ఉహద్ యుద్ధంలో ఒక కథనమిట్లు గలదు. వారి స.అ.స.కు ఖడ్గముల 70 గాయాలు తగిలినవి. ముస్లిం బాహ్య బలహీన స్థితి చూసి అవిశ్వాసులకు చాలా సంతోషం కలిగెను. ఇటువంటి ఇబ్బందులను అనుభవించడం కూడ చాలా ముఖ్యమే. మక్కా నుండి బయలు దేరుతున్నప్పుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంత ఇబ్బందిని ఎదుర్కొన్నారు. కాని అల్లాహ్ తఆలా పరిస్థితులను మార్చి వేసెను.

హజ్రత్ హన్‌జల (రజి) అమరులైన సంఘటన ఇట్లు గలదు. వారి సతీమణి ఇట్లు తెలిపెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధం కొరకు బయలు దేరారని నా భర్తకు తెలిసినప్పుడు నా భర్త స్నానం చేయవలసి ఉండెను. కాని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బయలు దేరారనే వార్త విని చాలా వ్యాకులతతో త్వరగా ఇంటి నుండి బయలు దేరిరి. స్నానం కూడ చేయలేదు. ఖడ్గం పట్టుకొని రణ రంగం వైపు బయలు దేరిరి. వారిని షద్దాద్ బిన్ అస్వద్ హత్య చేసెను. వారు అమరులైన తర్వాత హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను దేవదూతలను చూస్తున్నాను. ఆకాశం మరియు భూమి మధ్య వెండి పాత్రలలో చక్కటి మంచినీళ్లతో వారు హన్‌జలహ్ (రజి) కు స్నానం చేయిస్తున్నారు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఇట్లు వ్రాశారు. ఇప్పుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ మాదానంలోకి మరల ప్రవేశించిరి. అమరుల పార్థివ దేహాలను గుర్తు పట్టడం మొదలు పెట్టిరి. ముస్లింలకు కనిపిస్తున్న అప్పటి దృశ్యం ముస్లింలను తీవ్ర దుఃఖానికి గురి చేసే విధంగా ఉండెను. 70 మంది ముస్లింలు మట్టి, రక్తంతో తడిసి మైదానంలో ముక్కలు ముక్కలుగా పడి ఉండిరి. అరబ్‌లోని పైశాచిక ఆచారం ముస్లకు గురై ఉండిన భయానక దృశ్యం కనిపిస్తుండెను. ఆయా హతులలో ఆరుగురు మాత్రమే ముహాజిర్లు ఉండగా మిగతా వారందరు అన్సార్ అనుచరులే. ఖురైష్ మృతుల సంఖ్య ముప్పై ఉండెను. మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చిన్నాన, స్థన్య సోదరుడు హంజ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ పార్థివ దేహం వద్దకు చేరుకున్నప్పుడు చాలా ఒత్తిడికి లోనైరి. ఎందుకనగా క్రూరురాలైన అబూసుఫ్యాన్ భార్య హింద వారి శవంను ఘోరంగా అవమానించెను. కొంచెం సమయం వరకు వారు స.అ.స. మౌనంగా నిలబడిరి. అప్పుడు వారి స.అ.స. ముఖం నుండి బాధ, కోపం స్పష్టంగా కనిపిస్తుండెను. మక్కా క్రూరులతో వారు వ్యవహరించిన విధంగానే వారితో వ్యవహరించనంత వరకు వారు హింసను వీడరనే ఆలోచన వారి స.అ.స.కు ఒక్క నిమిషం వరకు ఆలోచన కలిగెను. కాని వారు స.అ.స. ఆ సంకల్పంను విరమించుకొనిరి. సహనం పాటించిరి. అనంతరం వారు స.అ.స. ముస్ల ఆచారంను ఇస్లాంలో శాశ్వతంగా నిషేధించిరి. ఇట్లనిరి. వారు ఏమి చేసినా మీరు మాత్రం ఈ పశువుల మాదిరిగా వ్యవహరించకూడదు. ఎల్లప్పుడు మంచిగా,

ఉపకారంతో వ్యవహరించండి.

హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పుప్పమ్మ వరుస సోదరుడు అబ్దుల్లాహ్ బిన్ జహ్ష్ (రజి) శవం కూడ చాలా ఘోరంగా అవమానించబడెను. ఒక్క శవం నుండి రెండవ శవం వద్దకు హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చేరుతున్నప్పుడు వారి ముఖంలో బాధ, దుఃఖం రెట్టింపు అయ్యేది.

ఆయా అమరుల త్యాగాలను ప్రస్తావిస్తు హ॥జ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. సాద్ బిన్ రబీఅ రణరంగంలో అమరులై ప్రాణాలు కోల్పోతున్నప్పుడు తమ భార్యా పిల్లలకు, బంధువులకు హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను రక్షించుకోవాలని సందేశమిచ్చిరి.

ఖుత్బా రెండవ భాగంలో గౌ॥ డాక్టర్ మన్సూర్ షబూతీ గారు ఆఫ్ యెమెన్ మరణంను అమరత్వమని తెలుపుతు వారి సద్గుణాలను వివరించిరి. అనంతరం గౌ॥ సలాహుద్దీన్ ముహమ్మద్ సాలిహ్ అబ్దుల్ ఖాదిర్ ఔదహ్ వల్దు ముహమ్మద్ షరీప్ ఔదహ్ గారు అమీర్ అహ్మదియ్య జమాఅత్ కబాబీర్, రీహానా ఫర్హత్ భర్త కరామతుల్లాహ్ ఖాదిమ్ గారు రబ్వా మరణ వార్త తెలిపి, వారి సద్గుణాలను ప్రస్తావించి జుమా నమాజ్ తర్వాత వారి అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి. అవతారుణ్ని గుర్తించడంలోనే వారి మనుగడ గలదు. అల్లాహ్ తఆలా ఇందుకు అందరిని అనుగ్రహించుగాక!

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا ۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*